క్లుప్తంగా

తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కృష్ణ


గుర్రం కృష్ణ

భువనగిరి : జిల్లా కేంద్రానికి చెందిన గుర్రం కృష్ణ తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ నాచారం పరిధిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఇండియా తైక్వాండో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుర్రం కృష్ణను జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, కోచ్‌లు పరమేషం, శివప్రసాద్, మల్లేష్‌గౌడ్, రాధ, సుధాకర్, బాలయ్య అభినందించారు.

బీజేపీలో పలువురి చేరిక


పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న చీరిక సురేష్ రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని గంగసానిపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు చీరిక సురేష్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ శ్రీధర్, బోయిని బిక్షపతి, పగిడాల రాజు, బోయిని కష్ణ, ఎన్నబోయిన రాజు, మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, బబ్బూరి సురేష్ గౌడ్, చంద్రశేఖర్, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలీ నిత్యాన్నదాన సత్రం ధర్మకర్తగా స్వామి


స్వామి

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన రాచకొండ స్వామిని యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలోని అఖిల భారత పద్మశాలి నిత్యాన్నదాన సత్రం ధర్మకర్తగా ఎన్నుకున్నారు. శనివారం యాదగిరిగుట్టలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సత్రం అభివృద్ధి కోసం కృషిచేస్తామన్నారు. ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడిగా మోహన్‌నాయక్

తుర్కపల్లి: బీజేపీ గిరిజన మోర్చా మండల ఉపాధ్యక్షుడిగా మాడోత్ మోహన్‌నాయక్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఉత్వర్వులు జారీ చేశారు. ఈ మేరకు బీజేపీ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పడాల శ్రీనివాస్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య, నరేందర్‌నాయక్, మండల అధ్యక్షుడు రామ్‌నాయక్, శ్రీనివాస్, శ్రీకాంత్, సాయి, నరేందర్ పాల్గొన్నారు.

కురుమ సంఘం మండల అధ్యక్షుడిగా సుధాకర్

రాజాపేట : మండల కేంద్రంలో కురుమ సంఘం మండల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కమిటీని ఎన్నుకునానరు. అధ్యక్షుడిగా వస్పరి సుధాకర్, గౌరవ సలహాదారులుగా జూకంటి ప్రవీణ్‌కుమార్, మీస మాలమల్లయ్య, చిన్నం బాలరాజ్, గౌరవ అధ్యక్షులుగా పుప్పాల నర్సయ్య, గౌర బక్కయ్య, పోసుకొండ రాములు, ఉపాధ్యక్షులుగా గవ్వల సిద్దేశ్వర్, రేగు సిద్దులు, బాద్ద శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా బింగి కరుణాకర్, సహాయ కార్యదర్శిగా పాసుకుండ కిష్టయ్య, ఎమ్మ భాస్కర్, కార్యదర్శులుగా మైల మల్లేశం, జెన్న సిద్దులు, కోశాధికారిగా బోడపట్ల అశోక్, యువజన విభాగం అధ్యక్షుడిగా ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా రావుల ఉపేందర్‌లను ఎన్నుకున్నారు.

కరపత్రం ఆవిష్కరణ

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో శనివారం గ్రామీణ కళల పరిరక్షణ సేవాసమితి నవమ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం సేవా సమితి ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ఈనెల 9న పట్టణంలోని కచ్చీరు(దొరవారి ఇంటి వద్ద) ప్రాంగణంలో సాంస్కృతిక ప్రదర్శనలతోపాటు బాలనాగమ్మ చరిత్ర యక్షగాన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామీణ కళల పరిరక్షణ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి సైదులుగౌడ్, అధ్యక్షుడు పోలోజు శ్రీధర్‌బాబు, మల్లేష్‌గౌడ్, దొడ్డి రాములు, సందగళ్ల సతీష్, బొడిగె బాలకృష్ణ, బడుగు శ్రీరాములు, భిక్షపతి పాల్గొన్నారు.

యాత్రను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో ఈ నెల 14న నిర్వహించనున్న భీమ్ యాత్ర ను విజయవంతం చేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్ర ంలో మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, బాణోత్ వెంకట్ నాయక్, ఈరపక నర్సింహ, బర్రె నరేష్, మెడికొటేష్, వెంకట్ నాయక్, పడిగల ప్రదీప్, దిరవత్ రాజేష్ నాయక్, కాశీ నాయక్, శివలింగం, దేవేందర్, కర్తల శ్రీనివాస్, బర్రె నగేష్, పిన్నింటి స్టాన్లీ, అశోక్ ఉన్నారు.

ఎన్నికల విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలి

సంస్థాన్ నారాయణపురం: ఎన్నికల విధుల్లో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న పలువురికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ, నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, రామరాజు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలి

భూదాన్‌పోచంపల్లి : ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలని చౌటుప్పల్, భువనగిరి ఆర్డీఓలు శేఖర్‌రెడ్డి, అమరేందర్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపీఓలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల శిబిరాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపీఓల విధులు, పాటించాల్సిన నియమాలపై మాస్టర్ ట్రైనర్లు నరేందర్‌రెడ్డి, మట్టయ్యలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంఆర్‌ఐ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం మండలస్థాయి ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలకుంట్ల శ్రీనివాస్, ఎడవెల్లి భిక్షమయ్య, బద్దం సంజీవ రెడ్డి, నరేందర్ రెడ్డి, సుంకోజు భాస్కర్, నర్సి రెడ్డి, హరినాథ్, మనోహర్ ,కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సంస్థాన్ నారాయణపురం: మాట్లాడుతున్న చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

ఓపీఓలకు పోలింగ్ పై శిక్షణ

మోటకొండూర్: పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న అదనపు పోలింగ్ అధికారులకు శనివారం మండల కేంద్రంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ విధులు భాద్యత ఈవీఎంల పనితీరును తహసీల్దార్ శాంతిలాల్ వివరించారు. 68 ఓపీఓలు శిక్షణకు హాజరుకావాల్సి ఉండగా 55మంది మాత్రమే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు రఘురాంరెడ్డి, ఆర్‌ఐ నరేష్, ట్రైనర్స్ ఉమాశేఖర్, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మోటకొండూరు : అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ శాంతిలాల్


వలిగొండ : మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

వైభవంగా అగ్నిగుండాల మహోత్సవం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారు జామున అగ్నిగుండాల మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. గణపతి నవగ్రహ పూజల అనంతరం మహారుద్రాభిషేకం నిర్వహించారు. ప్రభలతో శ్రీ శంభులింగేశ్వరస్వామి, పార్వతీదేవి ఉత్సవ మూర్తులను పల్లకిలో గ్రామ వీధులలో ఊరేగించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండాల మహోత్సవాన్ని నిర్వహించారు. అనేకమంది భక్తులు అగ్నిగుండాల నడిచి తమ భక్తిని చాటుకున్నారు. వేడుకల్లో ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తాళ్లపల్లి సత్తిరెడ్డి, పున్న నారసింహ, శేఖర్‌గౌడ్, మొగిలి లింగయ్య, తాటిపాముల స్వామి, రావీటి సతీష్, రంగయ్య, జంగయ్య, మధు, సంతోష్, సత్తిరెడ్డి, సోమయ్య పాల్గొన్నారు.


స్వామివారి పల్లకిని మోస్తూ అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

విద్యార్థుల లక్ష్యం ఉన్నతంగా ఉండాలి

రామన్నపేట : విద్యార్థుల లక్ష్యం ఉన్నతంగా ఉండాలని పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన మధురకవి డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు. మండలకేంద్రంలో జరిగిన క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ఆ యన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటి నుంచే నైతిక విలువలను నేర్పించాలన్నారు. ప్రతీఒక్కరు పుస్తక పఠనంను అలవర్చుకోవాలని అన్నారు. అదనపుకోర్టు జడ్జీ చందన మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగటి ఉపేందర్, కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జేవీఎన్ఎస్ మణి, డైరెక్టర్‌లు జెల్ల వెంకటేశం, శోభ నర్సింహ, అజిమొద్దిన్, ఉపాధ్యాయులు రశీద్, మురళీ, నరేష్, శ్రీనివాస్, శ్యాం, సత్తయ్య, స్వామి, జానకి, ఉమారాణి, లక్ష్మీదేవి, మానస, విజయలక్ష్మీ, పూనందాస్, వినోద, మహాలక్ష్మి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

మోత్కూరు : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనర్సింహ రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలన్నారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. డాక్టర్ అమరావతి మాట్లాడుతూ తహసీల్దార్ రాంప్రసాద్, డాక్టర్ హేమంత్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డిలతో త్రీమెన్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సీ హెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో తాగు నీటి ఎద్దడి ఏర్పడే గ్రామాలను గుర్తించామని, ప్రత్యామ్నాయంగా అద్దె బోర్లు, ట్యాంకర్లు ఏర్పాటు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, సీడీపీఓ జ్యోత్స్న, మండల వ్యవసాయ అధికారి కల్యూరి స్వప్న, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏపీవో కరుణాకర్, పంచాయతీరాజ్ ఏఈ దామోదర్, సుమన్, ఎంపీఓ రవూఫ్‌అలీ, హార్టికల్చర్ క్లస్టర్ ఆఫీసర్ ఎస్.కె.నసీమా, మంగమ్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ రచ్చ కల్పన

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి


మాట్లాడుతున్న అనిల్‌కుమార్

భువనగిరిటౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాశపాక దయాకర్, ఎర్రోళ్ల లింగస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వీరస్వామి,ఎల్లంకి మహేష్, ఉప్పుల శాంతి కుమార్, హేమలత, బాలు నరసింహ, చంద్రశేఖర్, జయమ్మ పాల్గొన్నారు.

అవార్డులు బాధ్యతలను పెంచుతాయి

మోత్కూరు : అవార్డులు బాధ్యతలను పెంచుతాయని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి అన్నారు. మోత్కూరి విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో సమాజ సేవ చేస్తున్న సేవకులకు శనివారం ఉగాది పురస్కారాలను అందజేశారు. సామాజిక నేస్తం అవార్డును సూరోజు భాస్కరాచారి, మొగుళ్లపల్లి సోమయ్య, కోక భిక్షం, జె.సుబ్రహ్మణ్యం శర్మ, క్రీడా నేస్తం అన్నెపు వెంకట్ మాస్టర్, రైతు నేస్తం మన్నె రాములు, బిళ్లపాటి గోవర్ధన్‌రెడ్డి, అన్నెపు నర్సయ్య, కవి నేస్తం గుమిడవెల్లి వెంకన్న, ఆధ్యాత్మిక సేవా నేస్తం, కాంభోజు మహేందర్, గుండగోని రామచంద్రు గౌడ్, పోలీస్ నేస్తం శిరసు సురేష్, ప్రజా ఆరోగ్య నేస్తం జిట్ట సైదమ్మ, కూరెళ్ల అలివేలు మంగమ్మ, పారిశుద్ధ్య నేస్తం అవార్డును నల్ల స్వప్న అందుకున్నారు. మోత్కూరి విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ ఎం.బ్రహ్మాచారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎం.నరహరిశాస్త్రి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, ఎస్ఎస్.చారి, ప్రద్యుమ్నాచారి, శ్రీనివాస్, అవిలుమల్లు, కోమటి మత్స్యగిరి, రాజు, విజయలక్ష్మి, శివ, కవిత, సరిత, సంతోషి, స్వాతి, జయప్రసాద్, సురేష్, అంజయ్య, వెంకన్న, మర్రి ఆనందం పాల్గొన్నారు.


అవార్డు పొందిన సమాజ సేవకులు

భక్తిశ్రద్ధలతో దోపోత్సవం


దోపోత్సవంలో పాల్గొన్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి దోపోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, మచ్చ బల్‌రామ్ గౌడ్, మల్లాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనరసింహ చార్యులు, గౌడుగు చంద్రమౌళి, రంగా రామాగౌడ్, బెలిది రామచంద్రయ్య గుప్త, గుల్లని మహేష్, బుడిద రమేష్, రంగా శ్రీనివాస్ గౌడ్, భూపతి శ్రీనివాసరావు, తిరుమణి బిక్షపతి గౌడ్, నాగరాజు గౌడ్, జమాలోద్దిన్, బొర్ర నర్సింహ్మ,డొంకెన లక్ష్మణ్, మహేష్, భానుప్రకాష్, సాయి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

బొమ్మలరామారం : ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మచారి, పోచయ్య, బాల్ నర్సింహ్మ, దేవేందర్, కిష్టయ్య,పున్నమ్మ, నర్సమ్మ పాల్గొన్నారు.

బీటీ రణదివేకు నివాళి

రామన్నపేట : మండల కేంద్రంలో కార్మిక నేత బీటీ రణదివే వర్ధంతి శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాకార్యదర్శి కల్లూరి మల్లేశం, నాయకులు మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, వంగాల మారయ్య, నకిరేకంటి రాము, టి.వెంకట్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపాలి

మోత్కూరు : ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శనివారం మోత్కూరు మండలంలోని సీపీఎం రాగిబావిలో నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పనునూరు చంద్రారెడ్డి, దడిపల్లి ప్రభాకర్, పానుగుల్ల రమేష్, ఎన్నం కళమ్మ, శేఖర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, జంగయ్య, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రూ.500 బోనస్ ఇవ్వాలని వినతి

ఆలేరురూరల్ : రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యకరమంలో బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేషం, శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, దాసి సంతోష్, లక్ష్మిప్రసాద్‌రెడ్డి, ఎస్వీరెడ్డి మహేందర్‌రెడ్డి, చామకూర అమరేందర్‌రెడ్డి, గ్యాదపాక నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యుత్‌లైన్ ఏర్పాటు పనుల పరిశీలన

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన రహదారి వెడల్పులో భాగంగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్ ఏర్పాటు పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ పరిశీలించారు. విద్యుత్ లైన్ ఏర్పాటు పనులకు ప్రజలు సహకరించాలని కోరారు.

దేదీప్య హైస్కూల్‌లో ఇఫ్తార్ విందు

భువనగిరి : పట్టణంలోని దేదీప్య హైస్కూల్‌లో ముస్లిం ఉపాధ్యాయులు, విద్యార్థులకు శనివారం ఇఫ్తార్ విందును నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాటెండెంట్ శేషగిరిరావు, డైరెక్టర్ రంగారావు, రూప,రమ్య, ఉపాధ్యాయులు శంకర్,వీరు, జ్యోతి, రిజ్వాన,హుస్సేని, నాజీయా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'టిఫిన్ బైటక్'

భువనగిరి : బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని పలు బూత్‌లలో టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోచమ్మవాడలో జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నందయ్య, ఎట్టయ్య, లక్ష్మయ్యలను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, పట్నం కపిల్, ఉడుత భాస్కర్, పట్నం శ్రీనివాస్, ఉపేందర్, పట్నం దిలీప్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలవ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగాసానిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చీరిక సురేష్ రెడ్డి పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, వల్దాస్ కాళభైరవ, బూర్గు మణికంఠ గౌడ్, నల్లమాసు శేఖర్ గౌడ్, మాణిక్యం రెడ్డి, బబ్బూరి సురేష్ గౌడ్, అంజనేయులు, తోటకూర వెంకటేశ్ యాదవ్, కంటం కిషోర్, ఎన్నబోయిన మహేష్, పాండు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ, మండలంలోని పలు బూత్ కేంద్రాల్లో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గంగేష్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్, కృష్ణ, మహేష్, సురేష్, సందీప్, వెంకటేష్, గణేష్, భాస్కర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో..

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని పాత గుండ్లపల్లి, శివాజీ నగర్, బుచ్చిదాసు ఆశ్రమం, గోశాలలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బాక్స్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఆ పార్టీ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, చంద్రమౌళి యాదవ్, జిల్లా భానుచందర్‌గౌడ్, కార్యదర్శిలు దొమ్మాట ప్రభాకర్, వాసుదేవ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్యాంసుందర్, శివరాత్రి శ్రీశైలం, బుచ్చిబాబు, వాల్మీకి అజయ్, వంశీ, దేవేందర్ పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యం

భూదాన్‌పోచంపల్లి : బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నం శివకుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలో శనివారం బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం టిఫిన్ బాక్స్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, సాహేశ్, బస్వలింగం, గణేశ్, శ్రీనివాస్, సీత లక్ష్మణ్, చె రుకు వెంకటేశం పాల్గొన్నారు. జలాల్‌పురంలో నిర్వహించిన వేడుకల్లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజు, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, న వీన్, శ్రీకాంత్‌రెడ్డి, శివ, సాగర్, జంగయ్య పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి

తుర్కపల్లి: గ్రామస్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య అన్నారు. శనివారం మండలంలోని మాధాపూర్‌లో టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏడుమల్ల అంజనేయులు, భిక్షపతి, రమేశ్, మురళి, పాముల ప్రవీణ్, రామచంద్ర, శేఖర్, ప్రసాద్, ఉపేందర్, నరేశ్, గణేశ్, మహేశ్ పాల్గొన్నారు.


భువనగిరి : బీజేపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న బీజేపీ నాయకులు


భూదాన్‌పోచంపల్లి : టిఫిన్ బైటక్‌లో పాల్గొన్న బీజేపీ శ్రేణులు

బొమ్మలరామారం : బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ప్యారారం గ్రామంలో శనివారం నిర్వహించిన టిఫిన్ బాక్స్ బైటక్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆనంద్ గౌడ్, భూపాల్ రెడ్డి, గణేష్, బైరగోని మహేష్, నరేష్ చారి, పరిద మహేష్, ముక్కెర్ల గణేష్,ఆరే కుమార్, క్రిష్ణ, బాబు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం టిఫిన్ బాక్స్ బైటక్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, కొణతం నాగార్జున్ రెడ్డి, దొంతి నర్సింహ్మరెడ్డి, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, చేకూరి మల్లేష్, మోహన్‌రెడ్డి, కాంబోజు మహేందర్, మంజుల, దశరథ, ప్రకాష్, యాదగిరి, రాము, చంద్రమౌళి, శ్రీనివాస్, మచ్చగిరి, భాను, రాజు, మధుసూదన్ పాల్గొన్నారు.

గుండాల : మండలకేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాగయ్య, సోమ రాజు, మధుకర్‌రెడ్డి, అంబదాస్, వివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరంటిఫిన్ బాక్స్ బైటక్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బొల్ల సుదర్శన్, బంధారపు లింగ స్వామి, కృష్ణ, కొప్పుల యాదిరెడ్డి, సత్తయ్య, అశోక్ రెడ్డి, రాములు, సంతోష్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా బీజేపీ నాయకులు శనివారం టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీజెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నకిరేకంటి మొగులయ్య, మదూరి ప్రభాకర్ రావు, పల్లపు దుర్గయ్య, జంగిలి సత్యనారాయణ, మిర్యాల రాజ్‌కుమార్, లింగస్వామి, పున్న రమేష్, మధు, గంజి శ్రీనివాస్, బట్టి రమేష్, మల్లికార్జున్, ముగ్గు నర్సింహ, సైదులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలవ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, మాధురి, శ్రీను నాయక్, గాండ్ల నర్సింగరావు, సిద్దేశ్వర్, పాపిరెడ్డి, శ్రీధర్, శేఖర్‌రెడ్డి, పెంట నాగరాజు, శంకర్, సంపత్ పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : టిఫిన్ బైటక్‌లో పాల్గొని చర్చిస్తున్న బీజేపీ నాయకులు


చౌటుప్పల్ : లింగోజిగూడెంలో పార్టీ జెండావిష్కరణలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఆత్మకూరు(ఎం) : మండలవ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తుమ్మల మురళీధర్‌రెడ్డి బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బల ఇంద్రారెడ్డి, కుమారస్వామి, బండారు సత్యనారాయణ, తవిటి రాంరెడ్డి, బబ్బూరి శివలింగం, ప్రశాంత్, మహేష్ గౌడ్, వెంకటయ్య, మచ్చగిరి, శ్రీను, బీరప్ప పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలవ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం టిఫిన్ బాక్స్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ తుంగతుర్తి అసెంబ్లీ జాయిట్ కన్వీనర్ కురాకుల వెంకటేశ్వర రావు, మారాతీ కుమార్, నవీన్, అరుణ, మంజుల, సుహాసిని, కవిత, క్రిష్టారెడ్డి, అనంతచారి, రంగయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలవ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు టిఫిన్ బాక్స్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, బచ్చనబోయిన దేవందర్, దాసోజు వెంకటాచారి, బూస శ్రీనివాస్, భాస్కర్ నర్సింహ, ఉప్పుగుల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఎగురవేశారు. టిఫిన్ బాక్స్ బైటక్ కార్యక్రమాలను నిర్వహించారు. లింగోజిగూడెం గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ రమనగోని శంకర్ కార్యకర్తలకు టిఫిన్‌ను సమకూర్చారు. ఆయా కార్యక్రమాల్లో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మండల అధ్యక్షుడు చినుకని మల్లేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, జంగయ్య, అశోక్, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి,శ్రీధర్‌బాబు, ఆలె చిరంజీవి, సురేందర్‌రెడ్డి జంగయ్య, చిరంజీవి, భిక్షమాచారి, యాదయ్య, సత్యం, కాయితి రమేష్, ఊడుగు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.


రాజాపేట : రఘునాథపురంలో టిఫిన్ బైటక్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు


భువనగిరి : పోచమ్మవాడలో టిఫిన్ బైటక్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు


రామన్నపేట : టిఫిన్ బైటక్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రం నుంచి జన గర్జన సభకు బయలు దేరిన వాహనాలకు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆలేరు నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీ ఇస్తామన్నారు. కాంగ్రెస్‌తో అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి, కానుగు బాలరాజుగౌడ్, ఎనగందుల సుధాకర్, గుండ్లపల్లి భరత్, బందారపు బిక్షపతి, నమిలే మహేందర్, సంజీవరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

హైవైపే వాహనాల రద్దీ

చౌటుప్పల్ : హైదరాబాద్–విజయవాడ 65వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం వాహనాల రద్దీ నెలకొంది. తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభకు వెళ్లే వాహనాల రాకతో మధ్యాహ్నం ట్రాఫిక్ పెరిగింది. పోలీసులు తంగడపల్లి చౌరస్తాను మూసివేశారు. జంక్షన్‌ల వద్ద రోడ్డు దాటేందుకు వాహనదారులు, స్థానికులు అవస్థలు పడ్డారు.


చౌటుప్పల్ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ